క్లుప్తంగా

29 నుంచి మండల స్థాయి క్రీడా పోటీలు

వేములపల్లి : ఈనెల 29 నుంచి ఎస్‌జీఎఫ్ మండల స్థాయి క్రీడలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ లక్ష్మణ్‌నాయక్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో మండల స్థాయి క్రీడలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈనెల 29 నుంచి మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో అండర్ -14, 17 బాల బాలికలకు కబడ్డీ, వాలీబాల్, ఖోఖో,అథ్లెటిక్స్ క్రీడలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మోడల్‌స్కూల్ ప్రిన్సిపాల్ సుజాత, పీడీలు వెంకట్‌రెడ్డి, సుమన్, పుల్లయ్య, దేవేందర్‌రెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

ట్యూటర్, ఆయా పోస్టుల భర్తీకి దరఖాస్తులు

త్రిపురారం : మండలంలోని కామరెడ్డి గూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని పాఠశాలలో బాల్య సంరక్షణలో భాగంగా ప్రీ ప్రైమరీ సెక్షన్ ప్రారంభించుటకు ట్యూటర్, ఆయా ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని త్రిపురారం మండల ఎంఈఓ రమావత్ రవి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ట్యూటర్ నియామకానికి గ్రామంలో ఇంటర్మీడియట్ పూర్తి చేసి ఎర్లీ చైల్డ్‌హుడ్ ఎడ్యుకేషన్ లేదా ప్రైమరీ టీచింగ్ అర్హత కలిగిన మహిళ అభ్యర్థికి అవకాశం ఉంటుందన్నారు. అయా పోస్టుకు ఏడో తరగతి చదివిన మహిళ అభ్యర్థి దరఖాస్తు చేసుకోవాలని. ఈ నెల 29వ తేది వరకు కామరెడ్డిగూడెం పాఠశాలలో దరఖాస్తులను ఉపాధ్యాయులకు అందజేయాలన్నారు. జిల్లా సెలక్షన్ కమిటీ ఆధ్వర్యంలో నియామకం జరుగుతుందన్నారు.

సురేందర్‌రెడ్డికి నివాళి

హాలియా : అనుముల మండలంలోని ఇబ్రహీంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు యడవెల్లి సురేందర్‌రెడ్డి అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్‌లో సోమవారం నిర్వహించిన సురేందర్‌రెడ్డి అంత్యక్రియలకు మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, రాష్ట్ర ఆప్కాబ్ మాజీ చైర్మన్ యడవెల్లి విజయేందర్ రెడ్డి, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, యడవెల్లి నరేందర్ రెడ్డి హాజరయ్యారు. ముందుగా వారు యడవెల్లి సురేందర్‌రెడ్డి మృతదేహంపై పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో యడవెల్లి మహేందర్‌రెడ్డి, మేరెడ్డి వెంకట్ రాహుల్‌రెడ్డి, కాకునూరి నారాయణ గౌడ్ ఉన్నారు.

నేత్రదానం చాలా గొప్పది

మిర్యాలగూడ అర్బన్ : నేత్ర దానం చాలా గొప్పదని ఆర్గాన్ డొనేషన్ చైర్మన్ చైర్మన్ మిట్టపల్లి విజయభాస్కర్‌రావు అన్నారు. సోమవారం మిర్యాలగూడ పట్టణంలోని శివాని నగర్‌కు చెందిన మారం చంద్రశేఖర్ రెడ్డి మృతి చెందడంతో ఆయన కుటుంబ్యులు నేత్రాలను దానం చేయాలని నిర్ణయించి డైమాండ్ నేత్ర నిధికి సమాచారం అందించారు. దీంతో చంద్రశేఖర్ రెడ్డి నేత్రాలను సేకరించి హైదరాబాద్‌లోని అగర్వాల్ ఆస్పత్రికి అందించారు. ఈ సందర్భంగా నేత్రాలను దానం చేసేందుకు ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులను నేత్ర నిధి సభ్యులు అభినందించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ డిస్ట్రిక్ ఇన్‌చార్జ్ సామ శ్రీనివాస్, ఉప్పల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా వెంకటేశ్వర్లు

మిర్యాలగూడ అర్బన్ : భారత కమ్యూనిస్టు పార్టీ(సీపీఐ) రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడిగా బంటు వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు మేడ్చల్ జిల్లా గాజుల రామారంలో నిర్వహించిన ఆ పార్టీ నాలుగో రాష్ట్రమహాసభలో ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు.

మహిళ అదృశ్యం

మిర్యాలగూడ అర్బన్: ఎవరికీ చెప్పకుండా ఇంట్లో నుంచి వెళ్లిన మహిళ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు సోమవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. మిర్యాలగూడ వన్‌టౌన్ ఎస్ఐ సైదిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. మిర్యాలగూడ పట్టణంలోని హౌజింగ్‌బోర్డు కాలనీకి చెందిన రావు పద్మ ఈ నెల 23న ఉదయం 8గంటల పమయంలో ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బయటకు వెళ్లి తిరిగిరాలేదు. ఎంత వెతికినా పద్మ ఆచూకీ లభించకపోవడంతో ఆమె తల్లి కందిమల్ల లక్ష్మమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు. పద్మ ఆచూకీ తెలిసిన వారు 87126 70149, 90145 55290 నంబర్లకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కు అందజేత

త్రిపురారం : మండలంలోని పెద్ద దేవుల పల్లి గ్రామానికి చెందిన చందనబోయిన సాయికుమార్‌కు రూ.60వేలు, గుండాల కోటేష్‌కు రూ.20వేలు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరయ్యాయి. సోమవారం ఆ చెక్కులను ఐఎన్‌టీయూసీ జిల్లా అధ్యక్షుడు సోమయ్య బాధితులకు అందజేశారు. మాజీ ఎంపీటీసీ అంబటి రాము, సంతోష్ కుమార్, రామయ్య ఉన్నారు.

నానో యూరియాపై రైతులకు అగాహన

అడవిదేవులపల్లి : మండల కేంద్రంలో రైతులు నానో యూరియాను ఏ విధంగావాడాలో సోమవారం మండల తహసీల్దార్ రాగ్యా నాయక్, మండల వ్యవసాయ అధికారిని గుర్రం సరిత రైతులకు వివరించారు. సాంప్రదాయ యూరియాతో పోలిస్తే నానో యూరియా తక్కువ ధరలకు మార్కెట్‌లో దొరుకుతుందన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- మిర్యాలగూడ ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

మాడుగులపల్లి : పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. తెలంగాణ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పనుల జాతరలో భాగంగా సోమవారం మండలంలోని పాముల పాడు గ్రామంలో నూతన గ్రామపంచాయతీ భవనం, అంగన్‌వాడీ కేంద్రం భవనాల నిర్మాణాలకు ఆయన శంకస్థాపన చేసి మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లలోనే గ్రామాల అభివృద్ధికి ఎంతగానో కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పుల్లెంల సైదులు, గడ్డం పురుషోత్తంరెడ్డి, పాలిశెట్టి ఉపేందర్, హరికృష్ణ, యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

మిర్యాలగూడ : క్రీడలతో యువకుల్లో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం అలవరుడుతుందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో బాలిబాలికలకు నిర్వహించిన అండర్-14, 17 వాలీబాల్, ఖోఖో, కబడ్డీ క్రీడలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులు క్రీడల్లో రాణించి మిర్యాలగూడకు మంచి గుర్తింపు తీసుకు రావాలన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ లావూరి బాలు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల వేణు గోపాల్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ రవినాయక్, పీడీలు శ్రీనివాస్‌రెడ్డి, వెంకటరత్నం, పాల్గొన్నారు.


మిర్యాలగూడ : క్రీడలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


మాడుగులపల్లి : పంచాయతీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి


అడవిదేవులపల్లి : అంగన్‌వాడీ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి శంకుస్థాపన

అడవిదేవులపల్లి : మండలంలోని మొల్కచర్ల, బంగారుకుంట తండాల్లో అంగన్‌వాడీ భవనాల నిర్మాణానికి మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవిదేవులపల్లి మండలంలో బంగారుకుంట తండాలో రూ.10లక్షలు, మొలకచర్లలో రూ.10లక్షల వ్యయంతో నూతన అంగన్‌వాడీ భవనాలు నిర్మించనున్నట్లు తెలిపారు. ఆయా భవనాలకు మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం నిధులు నిధులు రూ.8లక్షల చొప్పున 15వ ఆర్థిక సంఘం నిధుల కింద రూ.2లక్షల చొప్పున నిధులు మంజూరయ్యాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మాతంగి రమేష్, ఎంపీఓ మోసిన్‌బిన్ అహ్మద్, పంచాయతీ కార్యదర్శి ఎం.రవికుమార్, ఏఈ సతీష్, సీడీపీఓ చంద్రకళ, సూపర్ వైజర్ నాగరాణిలతో పాటు పలువురు నాయకులు, అధికారులు తదితరులున్నారు.

ఎకో టూరిజం ఏర్పాటుకు కృషి

- దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్

చందంపేట : నేరెడుగొమ్ము మండలంలో ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు తీసుకోనుందని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం దేవరకొండలోని మార్కెట్ యార్డులో వైజాగ్ కాలనీవాసులతో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైజాగ్ కాలనీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానన్నారు. వైజాగ్ కాలనీలో త్వరలో ఎకో టూరిజం ఏర్పాటుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తుందని, ఎకోటూరిజంతో ఈ ప్రాంతంలో ఉపాధి అవకాశాలు మెరుగుపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ముక్కమల వెంకటయ్యగౌడ్, బిక్కునాయక్, సర్వయ్యయాదవ్, పాపనాయక్, సీఐ బీసన్న, ఎస్ఐ, బంగారి, తాతారావు, దేవుడు తదితరులు పాల్గొన్నారు.

మాజీ ఎంపీపీ ముత్తయ్య మృతి తీరని లోటు

కొండమల్లేపల్లి : మండలంలోని చిన్న అడిశర్లపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ, సీనియర్ నాయకుడు జాగటి ముత్తయ్య మృతి తీరని లోటని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు. సోమవారం ముత్తయ్య మృతదేహంపై పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం తెలిపారు. నివాళులర్పించిన వారిలో నాయకులు సిరాజ్‌ఖాన్, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల వేణుధర్‌రెడ్డి, దూదిపాల రేఖాశ్రీధర్‌రెడ్డి, వేమన్ రెడ్డి, యేకుల ఉరేష్, మంగ్యానాయక్, శ్రీరాములు, రాజు తదితరులున్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాలునాయక్

బీసీల ఆరాధ్యుడు బీపీ మండల్

మిర్యాలగూడ టౌన్ : బీసీ రిజర్వేషన్ల ఆరాధ్యుడు బిందేశ్వరీ ప్రసాద్ మండల్ అని సామాజికవేత్తలు డాక్టర్ జాడీ రాజు, కస్తూరి ప్రభాకర్, బీసీ నేత మారం శ్రీనివాస్ అన్నారు. సోమవారం పట్టణంలోని మహాత్మాజ్యోతిబా పూలే బీసీ భవనంలో బీపీ మండల్ 107వ జయంతిని బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మండల్ జీవిత చరిత్ర పుస్తకాన్ని విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దాసరాజు జయరాజు, మురళి యాదవ్, చిరంజీవి, చిమట ఎర్రయ్య యాదవ్, పిన్నబోయిన శ్రీనివాస్, శ్రీనయ్య, అంజిబాబు, అంజయ్య, ఎంవీఆర్ రెడ్డి, సురేష్, మధు, అంజి, సురేష్ తదితరులున్నారు.

బీసీ ఉద్యోగుల ఆధ్వర్యంలో.

మిర్యాలగూడ పట్టణంలోని ఎన్‌ఎస్‌పీ క్యాంపులోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద బీసీ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో బీపీ మండల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ వివిధ సంఘాల నాయకులు గోపినాయక్, కాశీ యాదవ్, శ్రీనివాస్, విష్ణుకుమార్, సైదానాయక్, తదితరులున్నారు.


అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తున్న బీసీ ఉద్యోగులు

యువత చెడువ్యసనాలకు బానిస కావొద్దు

మిర్యాలగూడ : యువత చెడు వ్యసనాలకు బానిసై తమ భవిష్యత్‌ను నాశనం చేసుకుంటున్నారన్నారు. యువత చెడు మార్గాలకు వెళ్లకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సామాజిక కార్యకర్త ఆకారపు సైదులు అన్నారు. సోమవారం పట్టణంలోని సుందర్‌నగర్ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సుందర్‌నగర్ కాలనీలో నిత్యం గంజాయి, మద్యం బెల్టుషాపుల వల్ల కాలనీ వాసులు ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. యువత నిత్యం నిత్యం మత్తులో జోగుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కాలనీకి సమీపంలోనే ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్‌స్టేషన్ ఉన్నప్పటికీ వారి ఆగడాలు అరికట్టలేకపోతున్నారన్నారు. ఈ సమావేశంలో పెరుమాండ్ల కుమారి, లక్ష్మమ్మ, వెంకటయ్య, మల్లయ్య, కొండలు, పాల్గొన్నారు.

యూరియా అందించాలని సీపీఎం ధర్నా



మిర్యాలగూడ అర్బన్ : వ్యవసాయ కార్యాలయం వద్ద ధర్నా చేస్తున్న సీపీఎం నాయకులు

మిర్యాలగూడ అర్బన్ : రైతులకు యూరియా అందించి పంట పొలాలను కాపాడాలని కోరుతూ సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం ఏఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోఆ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, పాల్గొన్నారు.

మిర్యాలగూడ : దామరచర్ల మండల కేంద్రంలోని రైతు వేదిక వద్ద సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి కార్యాలయంలో వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మాలోతు వినోద్‌నాయక్ పాపానాయక్, కోటిరెడ్డి, దయానంద్, ఖాజా మోహిద్దిన్, పాల్గొన్నారు.

వేములపల్లి : యూరియా సక్రమంగా అదించాలని కోరుతూ మండల వ్యవసాయాధికారి కిశోర్‌నాయక్‌కు సీపీఎం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి పాదూరి శశిధర్‌రెడ్డి, పాల్వాయి రాంరెడ్డి, నాగిరెడ్డి, వెంకన్న, ప్రణీత్‌రెడ్డి, సైదులు, సైదులు, రేనయ్య పాల్గొన్నారు.

సీపీఎం వినతి

నిడమనూరు : ఎరువుల కొరత నివారించాలని కోరుతూ సీపీఎం నాయకులు వ్యవసాయాధికారి ఎం మునికృష్ణయ్య వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి కందాకూరి కోటేష్, మలికంటి చంద్రశేఖర్, నల్లబోతు సోమయ్య, కుంచెం శేఖర్, వింజమూరి శివ, వెంపటి మహేష్, ముత్యాలు కేశవులు, సీపీఎం నాయకులు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్ : నందికొండ మున్సిపాలిటీలో స్థానిక సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం సర్వే నిర్వహించారు. పైలాన్ కాలనీలో ఎండీ టైప్ కాలనీలో సర్వే నిర్వహించారు. ఈకార్యక్రమంలో పెద్దవూర మండల పార్టీ కార్యదర్శి దుబ్బ రామచంద్రయ్య పార్టీ నాయకులు గోవింద్,అనంద్‌పాల్,చుక్కారమేశ్,కృష్ణ,రోశయ్య పాల్గొన్నారు.

అమీర్‌అలీ ఫౌండేషన్ సేవలు అభినందనీయం


విద్యార్థులకు బ్యాగులు పంపిణీ చేస్తున్న ఎంఈఓ కృష్ణమూర్తి

హాలియా : స్థానిక ఉర్దూ మీడియం ప్రైమరీ పాఠశాలలో చదువుకునే విద్యార్థులకు అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితం స్కూల్ బ్యాగులు పంపిణీ చేయడం అభినందనీయమని ఎంఈఓ కృష్ణమూర్తి అన్నారు. సోమవారం పట్టణంలోని ఉర్దూ మీడియం స్కూల్‌లో అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఏర్పాటు చేసిన బ్యాగులను ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. అమీర్ అలీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు రకాల సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ సమాజ సేవలో ముందుండడం హర్షణీయమన్నారు. మున్ముందు కూడా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రజల మన్ననలను చూరగొనలన్నారు. మైనార్టీ నాయకులు మజహార్ మొయినోద్దీన్ మాట్లాడుతూ శ్రమ మన ఆయుధం సేవ మన లక్ష్యం అనే నినాదంతో పదిమందిని కలుపుకుపోయే మనస్తత్వంతో అమీర్ అలీ ఫౌండేషన్‌ను స్థాపించి ఎందరో అబాగ్యులకు చేయూతనందించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో ఫౌండేషన్ చైర్మన్ అమీర్ అలీ, నాయకులు గడ్డం రమణయ్య, ఖదీర్, బలరాం, గౌస్, బాబా, యూసుఫ్, కరిష్మా, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు ఉన్నారు.

రేషన్ డీలర్ల కమీషన్ విడుదల చేయాలి

పెద్దవూర : తమకు రావాల్సిన ఐదు నెలల కమీషన్‌ను వెంటనే విడుదల చేయాలని మండల రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం మండల తహసీల్దార్ వై.రఘుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు సంఘం మండల అధ్యక్షుడు సీహెచ్ వెంకటేశ్వర్లు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి శ్రీరాములు, కోశాధికారి బొడ్డు రమేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

పెద్దఅడిశర్లపల్లి : రాష్ట్రంలోని డీలర్ల సమస్యలు పరిష్కరించాలని డీలర్ల సంఘం మండల అధ్యక్షుడు రమావత్ శ్రీనునాయక్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో డీలర్ల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ తహసీల్దార్ జయశ్రీకి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు ఈదయ్య, వెంకటమ్మ, శ్రీనివాస్, భాస్కర్‌రెడ్డి, తదితరులున్నారు.

త్రిపురారం : ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న రేసన్ డీలర్ల కమీషన్‌ను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని త్రిపురారం మండల రేషన్ డీలర్లు ఆ సంఘం ఆధ్వర్యంలో డిమాండ్ చేశారు. ఈ మేరకు సోమవారం తహసీల్దార్ గాజుల ప్రమీలాను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో డీలర్లు యూసూఫ్, దశరథ, నగిరి శ్రీను, అశోక్ తదితరులు పాల్గొన్నారు.


పెద్దవూర : తహసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న రేషన్ డీలర్లు

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

గుర్రంపోడు : ప్రభుత్వ పాఠశాలలకు లయన్స్ క్లబ్ అందిస్తున్న సేవలు అభినందనీయమని నడికూడ జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం కంబాల జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని నడికూడ జెడ్పీహెచ్ఎస్‌లో ఆదర్శ లయన్స్‌క్లబ్ నల్లగొండ ఆధ్వర్యంలో 100విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ కార్యక్రమంలో మాట్లాడారు. విద్యార్థులకు మాదకద్రవ్యాలు లాంటి చెడు వ్యవసనాలను అలవర్చుకోకుండా మోటివేషన్ టీచర్ పృథ్వీ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు పెండ్యాల రమేష్, కార్యదర్శి వందనపు వెంకటేశ్వర్లు, విష్ణుకాంత, టీచర్లు మారెడ్డి వెంకట్‌రెడ్డి,చ శ్రీరంజన్, మారెడ్డి, శంకర్, రమణ పాల్గొన్నారు.

కార్పొరేట్‌కు దీటుగా విద్యాబోధన

త్రిపురారం : ప్రభుత్వ పాఠశాలలో కార్పొరేట్‌కు దీటుగా విద్యాబోధన ఉంటుందని జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు గోపగాని మాధవి అన్నారు. సోమవారం మండలంలోని టీజీ మోడల్ స్కూల్‌లో విద్యార్థినులకు నాప్‌కిన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హాస్టళ్లలో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా.. రుచికరమైన భోజనం వడ్డిస్తున్నారా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోపగాని మాదవి మాట్లాడారు. సంక్షేమ హస్టళ్లలో విద్యార్థులకు అన్ని రకాలుగా వసతులు కల్పిస్తుందన్నారు. అనంతరం మాధవిని ఉపాధ్యాయులు, విద్యార్థులు శాలువా కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో నాగార్జున సాగర్ నియోజక వర్గ మహిళ కాంగ్రెస్ ఇచార్జీ సువర్ణ, త్రిపురారం మండల మహిళా అధ్యక్షురాలు ధనావత్ పద్మ, పడిశల సువర్ణ, ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు ఉపాధ్యాయులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నూతన భవనంలోకి నిడమనూరు పోలీస్ స్టేషన్

నిడమనూరు : నిడమనూరు పోలీస్‌స్టేషన్ నూతన భవనంలోకి మారింది. పాత పోలీస్‌స్టేషన్ శిథిలావస్థకు చేరింది. వర్షాకాలం కావడంతో ఏప్పుడైన పాత భవనం కూలే పరిస్థితితో ఉండటంతో ఖాళీగా ఉన్న పాత కోర్టు భవనం(మండల పరిషత్ కాంప్లెక్స్)లోకి మార్చారు. పోలీస్ ఉన్నతాధికారులు, ఎమ్మెల్యే హాజరుకావాల్సి ఉండగా, ఎమ్మెల్యే పర్యటన వాయిదా పడటంతో పోలీసులు, స్థానిక నాయకులతో కలిసి పూజ కార్యక్రమాలు నిర్వహించి కొత్త భవనంలోకి ప్రవేశం చేశారు. పూజ కార్యక్రమాల్లో ఎస్ఐ ఉప్పు సరేష్, మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం , కొండా శ్రీనివాస్‌రెడ్డి, నందికొండ మట్టారెడ్డి, ముంగి శివమారయ్య, చెర్క శ్రీను, పలువురు నాయకులు పాల్గొన్నారు.

యూరియా సరఫరాలో ప్రభుత్వాలు విఫలం


అంగడిపేట ఎక్స్‌రోడ్డు వద్ద ధర్నా చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పెద్దఅడిశర్లపల్లి : రైతులకు యూరియా అందించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని బీఆర్ఎస్ నాయకులు ఆరోపించారు. సోమవారం మండలంలోని అంగడిపేట ఎక్స్ రోడ్ వద్ద గల కోదాడ- జడ్చర్ల జాతీయ రహదారిపై రైతులకు యూరియా అందించాలని కోరుతూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రైతులతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఒకేషనల్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి

డిండి : మండల కేంద్రంలోని ప్రైవేట్ ఒకేషనల్ కళాశాల యాజమాన్యంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకుడు బల్మూల ప్రేమ్‌కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం స్థానిక ఒకేషనల్ కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు ఇబ్బందికి గురి చేస్తున్నారని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయలన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. వారం రోజుల నుంచి విద్యార్థులు హాజరవుతున్నా కళాశాలకు తాళం వేసి ఉండటంతో వారు ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నీస వసతులను కల్పించడంలో యాజమాన్యం పూర్తిగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఆయన వెంట కళ్యాణ్, పవన్, రాజు ఉన్నారు.

పోరాటాల్లో పాల్గొనడమే అమరులకు నివాళి



సంతాప సభలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ అర్బన్ : ఎర్రజెండా చేస్తున్న పోరాటాల్లో భాగస్వాములవ్వడమే అమరులకు ఇచ్చే గొప్ప నివాళి అని సీపీఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని ఐలాపురం గ్రామ సీపీఎం సీనియర్ నాయకులు గున్యానాయక్ సంతాప సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పేద ప్రజల హక్కుల కోసం కమ్యూనిస్టు పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమాల్లో జీవితాంతం అహర్నిశలు పోరాడిన ఘనత గున్యానాయక్‌దని కొనియాడారు. ఆయన చూపిన దారిలో నేటి యువత నడవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం రాష్ట్రకమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేశ్, నాయకులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్, రామ్మూర్తి, నాగేశ్వర్ రావు, శ్రీనివాస్‌రెడ్డి, హనుమానాయక్, వెంకటేశ్వర్లు, సాయన్న, సోమయ్య, కృష్ణ, శ్రీను, రఘు, ఆశీర్వాదం, అప్పారావు, బిక్షం పాల్గొన్నారు.

ధనకుంట శిఖం భూమిపై విచారణ

డిండి: మండల కేంద్రంలోని ధనకుంట శిఖం భూమి ఆక్రమణకు గురైందని రైతులు హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు ఆదేశానుసారం సోమవారం ధనకుంట శిఖం భూమిని ఇరిగేషన్ శాఖ డీఈ శ్రీనివాసులు, మండల సర్వేయర్ ముత్తయ్యతో కలిసి తహసీల్దార్ శ్రీనివాస్ గౌడ్ సర్వే నిర్వహించారు. అయితే గతంలో నిర్వహించిన సర్వే ప్రకారం ధనకుంటకు సంబంధించి 7.10 ఎకరాల భూమి ఎఫ్‌టీఎల్‌గా తేలిందని డీఈ శ్రీనివాసులుపేర్కొనగా చుట్టు పక్కల రైతులు మాత్రం 1986 సంవత్సరానికి సంబంధించిన రెవెన్యూ రికార్డు పహాణీలో 25.19 ఎకరాలు ధనకుంట శిఖం భూమి ఉందని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకొచ్చారు. దీంతో వెంటనే స్పందించిన తహశీల్దార్ శ్రీనివాస్ గౌడ్ రెవెన్యూ రికార్డుల ఆధారంగా మరోసారి సర్వే చేసి తయారుచేసిన నివేదికను హైకోర్టుకు అందిస్తామని తహసీల్దార్ రైతులకు తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలని వినతి


మిర్యాలగూడ : దామరచర్ల తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు


చందంపేట : తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న బీజేపీ నాయకులు

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని బీజేపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ సాధినేని శ్రీనివాస్ అన్నారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు మేషానాయక్ ఆధ్వర్యంలో ఆయన వినతిపత్రం అందజేసి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో అశోక్‌రెడ్డి, బండి సైదులు, ఈగ సైదారావు, జానకిరాంరెడ్డి, నిమ్మల విజయ్, పిచ్చయ్య, సైదిరెడ్డి, నరసింహారెడ్డి, జానయ్య, నాగిరెడ్డి, అశోక్, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేములపల్లి : మండలంలో నెలకొన్న సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు పెదమాం భరత్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ హేమలతకు వినతిపత్రం అందజేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు చలమల్ల సీతారాంరెడ్డి, జవ్వాజి సత్యనారాయణయాదవ్, నాయకులు కంచుకొమ్ముల వేణు, పందిరి భాగ్యమ్మ, బుల్లెద్దు లవయ్య, మజ్జిగపు రాంరెడ్డి, ఉపేందర్, అనిల్, నరేష్, మహేష్, శివ, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములను పరిరక్షించాలని వినతి

చందంపేట : మండల పరిధిలోని అచ్చంపేట పట్టి గ్రామంలో ప్రభుత్వ భూమిని కొందరు అక్రమంగా ఆక్రమించాలని ప్రయత్నిస్తున్నారని, ప్రభుత్వ భూములను పరిరక్షించాలని కోరుతూ చందంపేట తహసీల్దార్ శ్రీధర్‌బాబుకు సోమవారం బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు.అలాగే గ్రామాల్లో పారిశుద్ధ్య సమస్యను పరిష్కరించాలని కోరుతూ ఎంపీడీఓ లక్ష్మీకి వినతిపత్రం అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ మండల అధ్యక్షుడు వినోదాచారి నాయకులు రెడ్డి శంకర్, జింకల శ్రీశైలం, శ్రీను, దస్రూనాయక్ పాల్గొన్నారు.

మాడుగులపల్లి : మండలంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారులు పరిష్కరించాలని బీజేపీ మండల అధ్యక్షుడు జాన్‌రెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలో తహసీల్దార్ సరోజపావనికి వినతిపత్రం అందజేసి మాట్లాడారు. రైతులకు సరిపడా యూరియా అందించాలని డిమాండ్ చేశారు. డీ39, 40 కాల్వల ద్వారా చెరువులను, కుంటలను నింపి రైతులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గడ్డం వెంకట్‌రెడ్డి, బొమ్మకంటి నర్సింహ, లక్ష్మణ్, ఇందిరా, పాల్గొన్నారు.

వైటీపీఎస్‌లో స్థానికులకు ఉద్యోగాలివ్వాలి


వీర్లపాలెంలో ఆందోళన చేస్తున్న గ్రామస్తులు

మిర్యాలగూడ : దామరచర్ల మండలంలోని వీర్లపాలెం శివారులోగల యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్‌లో స్థానికులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరుతూ వీర్లపాలెం గ్రామస్తులు సోమవారం గ్రామంలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ పవర్ ప్లాంట్ నిర్మాణ సమయంలో గ్రామంలో నిర్వహించిన ప్రజాభిప్రాయ సేకరణలో భూనిర్వాసితులతోపాటు గ్రామస్తులకు కూడా ఇంటికి ఒక ఉద్యోగం లేదా రూ.5 లక్షల నష్టపరిహారం అందిస్తామని నాడు అధికారులు హామీ ఇచ్చారని, కానీ నేడు భూములు కోల్పోయిన వారికే ఉద్యోగాలు ఇచ్చి.. స్థానికులను విస్మరించారని ఆవేదన వ్యక్తం చేశారు. పవర్ ప్లాంట్ నుంచి వచ్చే కాలుష్యం తమ గ్రామంపైనే ఎక్కువగా ప్రభావం ఉంటుందని, అయినప్పటికీ పవర్ ప్లాంట్ ఏర్పాటుతో గ్రామానికి అన్ని రకాలుగా లాభం చేకూరుతుందని ఆశతో నాడు సహకరించామని తెలిపారు. నాటి ప్రజాభిప్రాయ సేకరణ జీఓ నంబర్ 98 ప్రకారం ప్లాంట్‌లో స్థానికులకు 2వేల ఉద్యోగాలు కల్పించాలని కోరారు.

ఆత్మస్థైర్యంతో ముందుకు సాగితే విజయం తథ్యం

త్రిపురారం : దివ్యాంగులమనే భావనను వీడి ప్రతి రంగంలో ఆత్మ స్థైర్యంతో ముందుకు సాగితే విజయం తథ్యమని త్రిపురారం ఎస్ఐ గైకూరి నరేష్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల వ్యాప్తంగా గ్రామాల్లోని దివ్యాంగులకు వ్యాపార నైతికాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా ఎస్‌బీఐ రెస్టీ వారి సహకారంతో ఎనేబుల్ ఇండియా బ్యూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈకార్యక్రమంలో పూల శ్రీకాంత్, మేదరి కిరణ్ పాల్గొన్నారు.